కార్యకర్తలే మన బలం.. బలగం

- కష్టపడి పనిచేయండి
- కారు గుర్తుకు ఓటేయించి బీఆర్ఎస్‌ను గెలిపించండి
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, అక్టోబర్ 3: కార్యకర్తలే మన బలం..బలగమని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం వేములవాడలోని తన నివాసంలో పట్టణ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, మల్కపేట బిడ్డగా వేములవాడ గడ్డపై మీ ముందు నిలబడ్డానని చెప్పారు. ఓట్ల కోసం అబద్దాలు చెప్పబోనని.. ప్రజలను మభ్యపెట్టేది లేదని స్పష్టం చేశారు. తనను గెలిపిస్తే వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాజన్న ఆలయాన్ని యాదాద్రి తరహాలో తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. కార్యకర్తలు కష్టపడి పనిచేసి కారుగుర్తుకు ఓటు వేయించి వేములవాడ గడ్డపై తిరిగి గులాబీ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్పర్సన్ మాధవి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ తీగల రవీందర్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ మిర్యాల ప్రభాకర్‌రావు, ఆర్‌బీఎస్ పట్టణాధ్యక్షుడు లైశెట్టి మల్లేశం, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జడల లక్ష్మి, జోగిని శంకర్, సిరిగిరి చందు, బింగి మహేశ్, గూడూరి లక్ష్మి, గోలి మహేశ్, నాయకులు గజనందరావు, పొలాస నరేందర్, కట్కూరి శ్రీనివాస్, నరాల దేవేందర్, కందుల క్రాంతి పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన వేములవాడ పట్టణ బీఆర్ఎస్ నాయకులు

మెరుగైన సేవలందించాలి

- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- రైతు పక్షపాతి కేసీఆర్
- జడ్పీ చైర్పర్సన్ అరుణ
- సిరిసిల్ల మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం

బాధ్యతలు స్వీకరించిన ఏఎంసీ చైర్పర్సన్ సరస్వతిని సత్కరిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ చైర్పర్సన్ అరుణ, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, తదితరులు

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 3: రైతులకు మెరుగైన సేవలందించాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం చైర్పర్సన్ పూసపల్లి సరస్వతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొండూరి మాట్లాడుతూ, సర్దాపూర్‌లో ఆధునాతన వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్మించుకోవడం గర్వకారణమన్నారు. వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డితోపాటు ఇతర ప్రముఖులు సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీని చూసి మెచ్చుకున్నారన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో రైతులకు సకల వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అంతకు ముందు జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని కొనియాడారు. రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నదన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ, ఉద్యమకారులు, అంకితభావంతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం వారు చైర్పర్సన్ పూసపల్లి సరస్వతి, వైస్ చైర్మన్ బండారి శ్యాం, డైరెక్టర్లను అభినందించారు. కార్యక్రమంలో గ్రంథాయ పరిషత్ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, ఆర్‌బీఎస్ జిల్లా కన్వీనర్ గడ్డం నర్స య్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, సిరిసిల్ల సింగిల్ విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్లు కొమ్మెటి రాజిరెడ్డి, వొజ్జల అగ్గిరాములు, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ సత్తయ్యయాదవ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, మండలాధ్యక్షుడు వలకొండ వేణుగోపాలరావు, అంకారపు రవీందర్, పడిగెల రాజు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, దడిగెల శ్రావణ్‌రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అట్టహాసంగా పాలకవర్గ ప్రమాణ స్వీకారం

సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏఎంసీ చైర్పర్సన్ పూసపల్లి సరస్వతి, వైస్ చైర్మన్ బండారి శ్యాంచందర్, డైరెక్టర్లు సద్దరోజా, వంగ తిరుపతిరెడ్డి, బూరుగుపల్లి మల్లేశం, బైరి రమేశ్, కంది భాస్కర్‌రెడ్డి, పంజర్ల మల్లయ్య, శ్యాగ దేవేందర్, సింగరవేణి తిరుపతి, షేక్‌లాలీ, ఉప్పుల లక్ష్మారెడ్డి, జూపల్లి రఘునందన్‌రావు, కట్కం శ్రీనివాస్ ప్రమా ణ స్వీకారం చేశారు. నూతన పాలకవర్గాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు సన్మానించారు.

రైతులకు అండగా

అల్మాస్‌పూర్ సింగిల్ విండో

అల్మాస్‌పూర్ సహకార సంఘం రైతులకు అన్నివిధాలా అండగా ఉంటున్నది. స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందిస్తూ ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నది. ధాన్యం నిల్వ చేసేందుకు గానూ ₹23.75 లక్షలతో 300మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన రెండు గోడౌన్లను దుమాల శివారు, వీర్నపల్లి మండల కేంద్రంలో నిర్మించింది. అలాగే ₹1.40కోట్లతో అల్మాస్‌పూర్‌లో పెట్రోల్‌బంక్‌ను ఏర్పాటు చేసి రైతులకు బహుముల సేవలందిస్తున్నది. దీంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.

– ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 3

- ₹23.75లక్షలతో రెండు గోడౌన్లు రెడీ
- ₹1.40కోట్లతో పెట్రోల్ బంక్ నిర్మాణం పూర్తి
- అన్నదాతలకు బహుముఖ సేవలు
- సర్వత్రా హర్షం

సహకారం సంఘం ఆధ్వర్యంలో అల్మాస్‌పూర్‌లో నిర్మించిన పెట్రోల్ బంకు

ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్‌పూర్‌లోని సహకార సంఘంలో 2700 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలందిస్తున్నారు. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను అమలు చేస్తూనే.. రైతులు మరింత ఆర్థికాభివృద్ధే సాధించేలా అండగా నిలుస్తున్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల సేకరిస్తున్నారు. ధాన్యం నిల్వ చేసేందుకు ₹23.75లక్షలతో 300మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్లను దుమాల శివారు, వీర్నపల్లి మండల కేంద్రంలో నిర్మించారు. ₹1.40కోట్లతో అల్మాస్‌పూర్‌లో పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేసి రైతులకు బహుముఖ సేవలందిస్తున్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాం. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆలోచనల మేరకు నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సహకారంతో రైతులకు మెరుగైన సేవలందిస్తున్నాం. రైతుల కోసం పని చేస్తున్నందుకు సంతృప్తిగా ఉన్నది.

- ఉచ్చిడి మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్

అమాత్యుడి సహకారంతో..

మా గ్రామంలో సహకార సంఘ కార్యాలయం, రైతు వేదిక, పెట్రోలు బంక్‌ను నిర్మించడం సంతోషకరం. మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో గ్రామాలన్ని అభివృద్ధి చెందుతున్నాయి. ఇందుకు సహకారం అందించిన అమాత్యుడికి ప్రత్యేక కృతజ్ఞతలు.

- పిల్లి రేణుక, ఎంపీపీ (ఎల్లారెడ్డిపేట)

అన్ని రకాలుగా అభివృద్ధి..

ఇంతకుముందు కన్నా ఇప్పుడు అన్నివిధాలుగా అభివృద్ధి జరిగింది. సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ, రైతు వేదిక, సహకార సంఘ కార్యాలయం, కులసంఘ భవనాలు, సబ్‌సెంటర్‌తోపాటు గ్రామానికి అన్ని వసతులు ఏర్పాటు చేసుకునేందుకు మంత్రి కేటీఆర్ అందించిన సహకారం మరిచిపోలేము. గ్రామాభివృద్ధికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు.

- రాధారపు పుష్పల, సర్పంచ్, అల్మాస్‌పూర్

దుమాలలో నిర్మించిన గోడౌన్

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాల గడువు పొడిగింపు

జగిత్యాల రూరల్, అక్టోబర్ 3: తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో 2023-2024 విద్యా సంవత్సరానికి ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలకు 13వరకు దరఖాస్తుల గడువు పొడిగించినట్లు కరీంనగర్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ పీ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జగిత్యాలకు చెందిన వారు పట్టణంలోని తపోవన్ హైస్కూల్‌లో సంప్రదించాలని స్కూల్ ఏఐ కో ఆర్డినేటర్ అనుమల్ల శ్యామ్ మరో ప్రకటనలో తెలిపారు.

కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల, అక్టోబర్ 3: పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ సమీపంలో ఉన్న దుర్గా ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాల నిర్వహణకు సంబంధించిన కరపత్రాలను కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పెండెం గణేశ్, ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి
న్యాయస్థానం, వేములవాడ గారి సన్నిధిలో
యస్.ఓ.పి.నెం. 03/2022
1) చిప్ప పోచవ్వ
2) గజ్జల స్వప్న
...పిటిషనర్స్
మరియు
1) శ్రీయుత కమీషనర్స్ ఉద్యోగ ప్రావిడెంట్ ఫండ్ భవిష్యనిధి భవన్, ముకరంపుర్, కరీంనగర్
2) శ్రీయుత మేనేజర్ ఆంధ్రాబ్యాంక్
3) ఇన్ రే
...రెస్పాండెంట్స్
ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న పిటిషనర్ అయిన 1) చిప్ప పోచవ్వ తండ్రి: లక్ష్మణ్, 2) గజ్జల స్వప్న, భర్త: జనార్దన్, ఇద్దరి నివాసం: ఇ.నెం. 10-2-104, న్యూ అర్బన్ కాలనీ, వేములవాడ (మం॥), జిల్లా: రాజన్న సిరిసిల్ల గార్లు మరియు ఇతరులు రెస్పాండెంట్ నెం. 1 వద్ద యున్నటువంటి ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ రూ॥ 90,000/- (అక్షరాల తొంభై వేలుల రూపాయలు) తీసుకొను నిమిత్తం పై న్యాయస్థానంలో "సక్సెషన్ సర్టిఫికేట్" జారీ కొరకు పై దావా వేసియున్నారు. ఇట్టి కేసు తేది. 09-10-2023 రోజున పై న్యాయ స్థానంలో కలదు. ఇట్టి కేసులో ఎవరైనను ఎలాంటి అభ్యంతరములు అయిన ఉన్నచో తగు డస్తావేజుల ఆధారముగా పై న్యాయ స్థానంలో తేది. 09-10-2023 రోజున ఉదయం 10-30 ని॥లకు స్వతహాగా కానీ లేదా ప్లీడర్ ద్వారా గాని హాజరు అయిన జవాబు ఇవ్వగలరు. లేనిచో పిటిషనర్ గారు దాఖలు చేసిన కేసును విచారించి పిటిషనర్ గారికి "సక్సెషన్ సర్టిఫికేట్" జారీ చేయబడునయని తెలియజేయునైనది.
// న్యాయస్థానము వారి ఉత్తర్వు క్రమము //
తేది: 03-10-2023 స్థలం. వేములవాడ
సం/- సి.హెచ్. మహేష్‌గౌడ్, యం. దేవయ్య, యం. హరిక్రిష్ణ,
అడ్వకేట్స్, సెరిసిల్ల. సెల్: 9849092590, 9949516878

నేడు బతుకమ్మ చీరల పంపిణీ

కలెక్టరేట్, అక్టోబర్ 3: సమీకృత కలెక్టరేట్‌లోని సముదాయం బుధవారం బతుకమ్మ చీరల జిల్లా స్థాయి పంపిణీ కార్యక్రమం ఉంటుందని డీఆర్‌డీవో నక్క శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగే కార్యక్రమంలో ఉదయం 11గంటలకు ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు కొద్ది మంది మహిళలకు బతుకమ్మ చీరలు అందజేసి, కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని చెప్పారు.

డబ్బులు ఇస్తలేరని..
తల్లిదండ్రులను కట్టేసికొట్టిన కొడుకులు

ఠాణాలో ముగ్గురిపై కేసు నమోదు

వేములవాడ రూరల్, అక్టోబర్ 3: డబ్బులు ఉన్నా.. ఇవ్వడం లేదని కనిపించిన తల్లిదండ్రులను ముగ్గురుక కొడుకులు కట్టేసికొట్టిన హృదయవిచారక ఘటన వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్‌లో మంగళవారం రాత్రి చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిప్పాపూర్‌కు చెందిన సావనపల్లి పోచవ్వ-నర్సయ్యకు లచ్చయ్య, శంకర్, రాజు ముగ్గురు కొడుకులు. కొంత కాలం నుంచి తల్లిదండ్రుల వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని వారు వేధిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ముగ్గురు కొడుకులు తల్లిదండ్రులపై దాడి చేశారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని ముగ్గురు కొడుకులపై కేసు నమోదు చేశారు.

కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 3: తంగళ్లపల్లి మండలం నర్సింహులపల్లెలో రెడ్డిమల్ల లక్ష్మికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కును సర్పంచ్ సరిదేని ఆనందరావు, ఎంపీటీసీ బైరినేని రాము మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మంద కనకరాజుగౌడ్, సోమిరెడ్డి శ్రీను, బొంగరం దేవారెడ్డి, శ్రీను చెక్కపల్లి లింగారెడ్డి, తిరుపతి, కనకయ్య ఉన్నారు.